namasthetelangaana.com
నమస్తే తెలంగాణ
మన పత్రిక మన ఆత్మ గౌరవం BETA

- Jan 8th 2016
-

# హైదరాబాద్ ఐఐటీలో 47 కొత్త కోర్సులు

సంగారెడ్డి :ఐఐటీలో కొత్తగా 47 ఆన్‌లైన్ కోర్సులను ప్రవేశపెట్టనున్నట్టు ఐఐటీ హైదరాబాద్ పీఆర్‌వో రుచికాశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. మద్రాసు ఐఐటీ ఆదారంగా నేషనల్ ప్రోగ్రామ్ ఆన్ టెక్నాలజీ ఎన్‌హాన్స్‌డ్ లెర్నింగ్ (ఎన్‌పీటీఈఎల్) ఆధ్వర్యంలో దేశంలోని 7 ఐఐటీలు, ఐఐఎస్‌లలో 47 ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సులకు గాను ప్రవేశాలను ఉచితంగా ఎన్రోల్ చేసుకోనున్నట్టు పేర్కొన్నారు. ఈ నెల 18 నుంచి 25 వరకు onlinecourses.nptel.ac.in వెబ్‌సైట్ లో ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు.

ఎలాంటి అర్హతలు లేకుం డా ఎవరైనా ప్రవేశాలు పొందవచ్చన్నారు. ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా సెషన్లు, లెస్సన్లను నేర్చుకోవచ్చని వివరించారు. వీలును బట్టి వారాంతపు పాఠ్యాంశాలను నేర్చుకుంటూ ఆన్‌లైన్ ద్వారానే అసైన్‌మెంట్‌లను పూర్తి చేయవచ్చన్నారు. కోర్సు అనంతరం నామమాత్రం రుసుంతో ఐఐటీ నుంచి సర్టిఫికెట్ అందజేస్తామని ఆమె తెలిపారు. గతంలో ఎన్‌పీటీఈఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన 7 కోర్సులకు గాను దేశంలో 4 లక్షల మంది ఎన్రోల్ చేసుకోగా 13 వేల మందికి ధ్రువపత్రాలను అంద జేశామని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ మానవ అభివృద్ధి శాఖ సహకారంతో ఎన్‌పీటీఈఎల్ తన సేవలను అందిస్తున్నదని ఆమె వివరించారు.